రంగ్ బర్సే..

హోలీ హోలీలరంగా హోలీ
చమ్మ కేళీల హోలీ

ఉత్సాహం విరిసే.!

• వాడవాడలా రంగుల పండుగ • ఆనంద కేళీలో మునిగి తేలిన చిన్నాపెద్దా



హోలీ సంబరాల్లో చిన్నారులు..







కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఆదివారం రాత్రి కామదహన కార్యక్రమం అనంతరం హోలీ వేడుకలు ప్రారంభమయ్యాయి. సోమవారం ఉదయం నుంచి కాలనీలు, బస్తీల్లో పిల్లలు, పెద్దలు, యువత పెద్ద ఎత్తున బయటకు వచ్చి రంగులు చల్లుకుంటూ హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. చిన్నారులు రంగు నీళ్లను పిచికారిలో నింపుతూ ఒకరిపై ఒకరు వేసుకుంటూ కనిపించారు. యువత గులాల్ చల్లుకుంటూ.. రంగులు పూసుకుంటూ ఉత్సాహంగా గడిపారు. కొన్ని గేటెడ్ కమ్యూనిటీల్లో డీజేలను ఏర్పాటు చేసుకుని ఉత్సవాలు జరుపుకున్నారు. – కుత్బుల్లాపూర్



చింతల్ డివిజన్ స్వార్ధినగర్‌లో..

గాజులరామారంలో హోలీ ఆడి ఇలా..





నిజాంపేట్‌లో మహిళలతో కలిసి హోలీ వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నేత కొలన్ శ్రీనివాస్‌రెడ్డి



గాంధీనగర్‌లో సంబరాల్లో పాల్గొన్న చిన్నారులు



హోలీ వేడుకల్లో ఎమ్మెల్యే వివేకానంద్‌తో సెల్ఫీ దిగుతున్న మహిళ



హోలీ వేడుకల్లో పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సొంటిరెడ్డి పున్నారెడ్డి



హోలీ ఆడుతున్న చిన్నారులు



చింతల్ శ్రీనివాస్ నగర్‌లో కుటుంబ సమేతంగా హోలీ సంబురాలు



జగద్గిరిగుట్ట డివిజన్ శ్రీనివాసనగర్‌లో



జగద్గిరిగుట్ట రాజీవ్‌గృహకల్పలో..



కూకట్‌పల్లిలోని మలేషియా టౌన్‌షిప్‌లో హోలీ వేడుకలు



సుభాష్‌నగర్‌లో హోలీ వేడుకల్లో మున్సిపల్ కార్మికులు



భౌరంపేట్‌లోని ప్రణీత్ ప్రణవ్‌బ్లూమ్స్‌లో..



మైసమ్మనగర్-ఏ బ్లాక్‌లో హోలీ సంబరాలు..

విద్యార్థుల బంగారు భవితకు బాటలు వేయాలి

రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

నిజాంపేట్: మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా పాఠశాలల యాజమాన్యాలు విద్యా విధానంలో మార్పులు తీసుకొస్తూ విద్యార్థుల బంగారు భవితకు బాటలు వేయాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం బాచుపల్లిలో నూతనంగా ఏర్పాటు చేసిన కేంబ్రిడ్జి ఇంటర్నేషనల్ స్కూల్‌ను ఆయన టీఎస్‌ఈడబ్ల్యూఐడీసీ ౖచైర్మన్ విజయ్‌బాబు, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కొలన్ హన్మంతరెడ్డిలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులు కోరుకునే విధంగా వినూత్న తరహాలో ఆర్టిఫిషియల్ టెక్నాలజీతో విద్యనందించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కడారి రవీందర్‌రెడ్డి, డైరెక్టర్ వినీతరెడ్డి, కరస్పాండెంట్ జగన్మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.



బాచుపల్లిలో కేంబ్రిడ్జి ఇంటర్నేషనల్ స్కూల్‌ను ప్రారంభిస్తున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

వైభవంగా అయ్యప్ప పడిపూజ



చింతల్: అయ్యప్పస్వామి జన్మనక్షత్రమైన మూల నక్షత్రం సందర్భంగా సోమవారం చింతల్ డివిజన్ హెచ్‌ఎంటీకాలనీ అయ్యప్ప నామస్మరణతో మార్మోగింది. హెచ్‌ఎంటీకాలనీలోని వేంకటేశ్వర స్వామి దేవాలయం ప్రాంగణంలో ఉన్న అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం 6గంటలకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం 10 గంటలకు అయ్యప్పస్వామి మహా పడిపూజ నిర్వహించారు. ఈ అయ్యప్ప స్వామి పడిపూజకు సుమారు 2500 మంది అయ్యప్ప స్వామి భక్తులు హాజరైనట్లు నిర్వాహకులు తెలిపారు. పాల్గొన్నారు.

నేడు కాంగ్రెస్ విస్తృతస్థాయి సమావేశం

కుత్బుల్లాపూర్: మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలు, నాయకుల విస్తృత సమావేశం మంగళవారం బహదూర్‌పల్లిలోని మేకల వెంకటేశం ఫంక్షన్‌హాల్‌లో జరుగనుంది. ఉదయం 10గంటలకు జరిగే ఈ సమావేశానికి మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎంపీ అభ్యర్థి సునీత మహేందర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి కొలన్ హన్మంతరెడ్డి తదితరులు హాజరు కానున్నారు. కాంగ్రెస్ పార్టీ గెలిపే లక్ష్యంగా జరిగే సమావేశానికి నియోజకవర్గ పరిధిలోని కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పార్టీ నాయకత్వం ఓ ప్రకటనలో కోరింది.

635 లీటర్ల మద్యం స్వాధీనం

కుత్బుల్లాపూర్: మద్యం బెల్ట్ దుకాణాలపై ఎస్‌ఓటీ పోలీసుల దాడులు కొనసాగుతున్నాయి. ఆదివారం ఒక్కరోజే బాలానగర్ డీసీపీ జోన్‌కు వచ్చే 8 పీఎస్‌ల పరిధిలో 635 లీటర్ల మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. బాచుపల్లి పీఎస్ పరిధిలో 19.2 లీటర్లు, జీడిమెట్ల పీఎస్ పరిధిలో 26.2 లీటర్లు, జగద్గిరిగుట్ట 15.6 లీటర్ల మద్యాన్ని సీజ్ చేసి విక్రయదారులపై కేసులు నమోదు చేశారు.

వ్యక్తి అదృశ్యం



నవీన్ (ఫైల్)

నిజాంపేట్: అనుమానాస్పదస్థితిలో ఓ వ్యక్తి అదృశ్యమైన ఘటన బాచుపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ప్రగతినగర్‌లోని సారానందిని ఎన్‌క్లేవ్‌కు చెందిన నవీన్ (41) ప్రైవేట్ ఉద్యోగి. కాగా ఆదివారం నేరేడ్‌మేట్‌లో ఉంటున్న తన సోదరుడు సురేష్ ఇంటికి వెళ్లి ఆదే రోజు సాయంత్రం ఇంటికి చేరుకున్నాడు. అయితే సోదరుడు ఎన్నిసార్లు నవీన్ మొబైల్‌కు ప్రయత్నించినా స్విచ్ఛాఫ్ వచ్చింది. దీంతో ప్రగతినగర్‌కు వచ్చి ఆరా తీయగా అదే రోజు రాత్రి 7 గంటల ప్రాంతంలో నవీన్ నడుచుకుంటూ బయటకు వెళ్లినట్లు అపార్ట్‌మెంట్ వాచ్‌మెన్ తెలిపారు. కుటుంబ సభ్యులు అతని కోసం చుట్టు పక్కల, బంధువులు, స్నేహితుల ఇళ్లల్లో వెతికినా ఆచూకీ తెలియక పోవడంతో సోమవారం పోలీసులను ఆశ్రయించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

డ్రైనేజీ వ్యర్థాలు తొలగించాలి



షాపూర్‌నగర్ మార్కెట్ వైపు ప్రధాన రోడ్డుపై కుప్పలుగా వేసిన డ్రైనేజీ వ్యర్థాలు

రంగారెడ్డినగర్: ప్రధాన రోడ్ల వెంబడి డంప్ చేసిన భూగర్భ డ్రైనేజీ వ్యర్థాలు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల షాపూర్‌నగర్ మార్కెట్‌ను ఆనుకుని ఉన్న ప్రధాన రోడ్డు వెంబడి డ్రైనేజీ లైన్ నుంచి జలమండలి సిబ్బంది పూడికను తొలగించారు. అయితే వ్యర్థాలను తరలించకుండా ప్రధాన రోడ్డు వెంబడి దుకాణాల ముందు కుప్పలు వేసి వదిలేశారు. షాపూర్‌నగర్ సాగర్ హోటల్ మొదలుకుని బస్టాప్ వరకు దుర్వాసనలు వెదజల్లుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు డ్రైనేజీ వ్యర్థాలను తొలగించేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

ఖర్చు ఆదా చేస్తుంది.. కాలుష్యం తగ్గిస్తుంది.!



బ్యాటరీ స్కూటర్ నడుపుతున్న సాయిచంద్

సుభాష్‌నగర్: నేటి అధునాతన యుగంలో యువత కొత్త పోకడల కోసం ఖరీదైన బైకులు, కారులు కొనుగోలు చేస్తూ కాలుష్యాన్ని లెక్క చేయడం లేదు. మైలేజ్ తక్కువ అయినా పర్వాలేదు స్పీడు, శబ్ద, వాయు కాలుష్యాన్ని ఇచ్చే వాహనాలకే మక్కువ చూపుతున్నారు. నగరంలో రోజు రోజుకు పెరుగుతున్న కాలుష్యాన్ని అరికట్టేందుకు తమ బాధ్యతగా లక్షల్లో కొంతమంది మాత్రమే యువత ఆలోచిస్తున్నారు. అదే కోవాలో సుభాష్ నగర్ చెందిన సాయి చందు నడుస్తున్నడు. డిప్లొమా చదివిన ఇతను ఓ కెమికల్ ఫ్యాక్టరీలో సేల్స్ మెన్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. కాలుష్యాన్ని అరికట్టేందుకు చార్జింగ్ సహాయంతో నడిచే సైకిల్ ను పోలిన బైక్ను నడుపుతున్నాడ పటాన్చెరు లోని పాషా మైలారం నుండి ఈ బైక్ ను 30 వేలకు కొనుగోలు చేశాడు. నాలుగు గంటలు చార్జింగ్ పెడితే 70 కిలోమీటర్లు తిరిగివచ్చని పేర్కొంటున్నారు. 40 కేజీల బరువు ఉండే ఈ బైక్ క్వింటల్ సామర్థ్యాన్ని మోస్తుందని తెలిపారు. ఈ బైక్ ని నడపడం వలన గతంతో పోల్చుకుంటే ప్రతినెలా 7000 రూపాయలు ఆదావుతుందని తెలిపారు. ఈ బైక్ తోలడం వలన శబ్ద, వాయు కాలుష్యం అనేది ఉండదని ప్రతి ఒక్కరు ఇలాంటి బైక్ను కొనుగోలు చేసి వాతావరణాన్ని కాపాడాలని కోరారు.

ప్రజా సంక్షేమమే పరమావధి



ఎమ్మెల్యే వివేకానంద్‌కు ఆహ్వాన పత్రికను అందజేస్తున్న స్థానికులు

కుత్బుల్లాపూర్: ప్రజా సంక్షేమమే పరమావధిగా పని చేస్తున్నామని ఎమ్మెల్యే వివేకానంద్ అన్నారు. మంగళవారం పేట్‌బషీరాబాద్‌లోని క్యాంప్ కార్యాలయానికి నియోజకవర్గ పరిధిలోని పలు కాలనీలు, బస్తీల ప్రజలు ఎమ్మెల్యేకు స్థానిక సమస్యలపై విన్నపాలు అందజేశారు. దీనిపై స్పందించిన ఆయన సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అదే విధంగా పలువురు శుభకార్యాలకు రావాల్సిందిగా కోరుతూ ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రికలు అందజేశారు.

మర్యాదపూర్వక కలయిక

కుత్బుల్లాపూర్: జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి బీబీ పాటిల్‌ను మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పార్టీ నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు దూదిమెట్ల సోమేశ్ యాదవ్, జీహెచ్‌ఎంసీ డివిజన్ల అధ్యక్షులు పోలే శ్రీకాంత్, రుద్ర అశోక్, పుప్పాల భాస్కర్‌లు ఆయన్ని శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.



జహీరాబాద్ బీఆర్‌ఎస్ అభ్యర్థి బీబీ పాటిల్‌ను కలిసిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ నేతలు